రాజలక్ష్మి.

(శ్రీ సావిత్రీ పత్త్రికానుబంధము.)

ఇది

ముక్నూరి వెంకటసుబ్బారాయుఁడు,

మంగిపూడి వెంకటశర్మగార్లచే

వ్రాయఁబడినది.

కాకినాడ.

శ్రీ సావిత్రీ ముద్రాక్షరశాల.

1907.

ఓమ్

బ్రిహ్మాస్పహాహిం కేవలమ్.

పీ ఠి క

నాగరికులారా!

స్త్రీలు విద్యావతులుగాకుండుటచేఁ గల్గుకష్టనష్టములు లెక్కాలమునందు దఱుగనుపదితమే. అందుచేతనె మనముందుగ నత్యంతసాహసవంతులైన ప్రదేశ నియెంచి మనదేశాలవాలమున నెయంకురించి యభివృద్ధిగాంచి వేర్వెడిసెంచి ది దినక్రమమున దశదిశాంతములదనుకవ్యాపించి పూచికాచి ఫలించి యాతిశయించి మించియుఁ గతిపయకాలమునుండి సత్పురుషోత్తమయనుపేరఁ బ్రదియోపుపెడి శింపనున్న మన స్త్రీవిద్యాకల్పలత నవనాగరకప్రోత్సాహ మనుసమయ సముచిత దోహదవిశేషమూలమున మాటాకవైచి క్రిమ్ముఱమున్నిటియున్న ప్రస్థితికివచ్చి సమస్తామూల్యసత్ఫలములనొసంగఁగల దనునాస నొదవించుచున్నది.

ఎంతటిసాహిత్యమును సంగీతములేనియెడ శోభింపదనుసంశయము నెల్ల తునువిశదముకానిదికాదు. అటులనె సంగీతమును సాహిత్యములేనిచో వ్యాదయా గమముగాదనుసంగతియు సరసజనానుభవైకవేద్యము. ఇంతయేల! "సంగీతమపి సాహిత్యం సరస్వత్యాఃకుచద్వయం" అనుసూక్తి నిజబెట్టియే యంతేకా అవనను లేకున్నను రసాభాసమగుటస్పష్టము. అవిశేదమును సొక్కడ నిండగన డఁగలిగెనాయాపోలుపునకు వెలలేదనవలసినదే. కాంచనగర్భములవలె నా ద్యలొండొంటింబ్రకాశింపఁజేయుచుండును.

సాహిత్యమునకువలె సంగీతమునకును బుట్టినిల్లుసతియగు సరస... టచే స్త్రీలకు గానవిద్యగఅపరాదనువాదము హాస్యాస్పదముగాక న రియు స్త్రీలు పురుషులకన్న నాలుగుమడుంగు లెక్కువబుద్ధిచేత

ఓమ్

బ్రిహ్మాన్ప్రపాహితేవమ్.

పీఠిక

నాగరికులారా!

స్త్రీలు విద్యావతులు గాకుండుటచేఁ గల్గుకష్టనష్టములు లెక్కలేనన్నియని యంద దఱిఁగినవిషయమే. అందుచేతనె మునుముందుగ నత్యంతసాహసవంతులైన ప్రదేశ నివసించి మనదేశాలవాలమున నెపుంకురించి యభివృద్ధిఁగాంచి శాఖోపశాఖలై దిన దినక్రమమున దశదిశాంతములదనుకవ్యాపించి పూచికాచిఫలించి యతిశయించి మించియుఁ గతిపయకాలమునుండి సత్పురుషోత్తమ యనాశీఁ దెట్టియై ప్రకాశి శించుచున్న మన స్త్రీవిద్యాకల్పలత నవనాగరక ప్రోత్సాహ మను సమయానుకూల దోహదవిశేషమూలమున మాతాకులైన క్రిమ్ముచున్న బీయున్న ... సమస్తామూల్యసత్ఫలములనొసంగఁగలదను నాస వొడముచున్నది.

ఎంతటిసాహిత్యమును సంగీతములేనియెడ శోభించదనుసంశయమును నెల్ల రకునువిశదముకానిదికాదు. అటులనె సంగీతమును సాహిత్యములేనిచో హృదయం గమము గాదనుసంగతియు సరసజనానుభవైకవేద్యము. ఇంతయేల! "సంగీతమ పి సాహిత్యం సరస్వత్యాః కుచద్వయం" అనుసూక్తినిబట్టియే యందేదిలోపించి నను లేకున్నను రసాభాసమగుటస్పష్టము. అవిరెండును నొక్కెడ నిండుగ నుం డఁగలిగెనా యాపోలుపునకు వెలలేదనవలసినదే. కాంచనరత్నములవలె నా ద్యలొండొంటిం బ్రకాశింపఁజేయుచుండును.

సాహిత్యమునకువలె సంగీతమునకును బుట్టినిల్లు సతియగు సరస్వతియగు టచే స్త్రీలకు గానవిద్యగఱపరాదనువాదము హాస్యాస్పదముగాకమానదు. మ రియు స్త్రీలు పురుషులకన్న నాలుగుమడుంగు లెక్కువ బుద్ధిబలముగలవార

ని బుధులందఱు నంగీకరించుటచే సాహిత్యమవశ్యమభ్యసింపవలయుననియే యీ
ట్టిసూక్ష్మబుద్ధిని దయానిధియగు భగవంతుఁడు వారికిఁ బ్రసాదించినట్లు సంగీత
ముఁగూడఁ దప్పక నేర్చుకొనవలెనని యీశ్వరోద్దేశ్యమైనట్లు సదయహృద
యుండగు సర్వేశ్వరుండా పల్లవకోమలుల కనుగ్రహించిన మృదుమధురలలితతర
కంఠస్వరములె ప్రబలసాక్ష్యములు. మానవతులకు గానవిద్యలేనిచోఁ గలుగుక
ష్టనష్టములకు సాహిత్యముశూన్యమైనను సంగీతమునసహితమంతగాఁ బాండిత్య
ములేకున్నను బురుషులందమవలలంజిక్కించుకొని కీలుబొమ్మలంజేసియాడించు
వారవనితలె నిదర్శనములు. జానపదులమైనను లోకానుభవమువలన మేమె
ఱింగినంతవఱకు నిజమును దాఁపమనసొప్పమిఁ జెప్పసాహసించినందులకు లోక
మునెమ్మన్నింపవేఁడుకొనుచు నీనడుమనొక్కయెడ జరిగినయీనిజకథ లోకము
నకుఁగొంతనీతిదాయకమగుననియెంచి యీరాజశేఖరరూపమునఁ బ్రచురించితి
మి. కావున నాకథనిందు సంగ్రహముగఁ బొందుపరచుచున్నారము.

గోదావరీమండలమునఁ గోనసీమ నొకగ్రామమున నొకవైదికబ్రాహ్మ
ణుండు పండితుండుకలండు. ఆవిద్వాంసునకు సం॥రంకు రమారమి 3 వేలరూ
ప్యములు రాఁబడిగలమాన్యములుగలవు. తగినంతనగదును లేకపోలేదు. అతనికు
మారుఁడు మిగులసౌందర్యశాలి. కాని తండ్రియంతవిద్యాశాలికాఁడు. అతని
కిఁజిన్నతనమందె మేనటికమని యొకపండితునికూతునుఁ బెండ్లిసేసిరి. ఆమెచ
క్కదనాలచుక్క మంచివిద్యావతి. సరసురాలు. సుగుణశీల. ఇట్లయ్యును
నాపండితపుత్రుండు వారకాంతలమఱిగి రేలుఁబవలు నిల్లువట్టక సొమ్మెల్ల వ
మ్మైచేయుచు నపకీర్తిపాలగుచుండుటఁగాంచి పాపమా! యబలమగని వశపరుచు
కొనను పాయము గానక వగచి కొన్నాళ్లకుఁదనభర్త వేశ్యలంగూడుటకుఁగారణము
వారలయొద్దఁగలసంగీతము తనయొద్దలేనిలోపమేయని నిశ్చయించి తనయభిప్రా
యమునుఁ దల్లిదండ్రులకెఱిఁగించినవారును లోకజ్ఞానమ్మెఱింగినసత్పండితవంశ
ములోనివారగుటచే నామెదతిసూక్ష్మబుద్ధికిమెచ్చి యామెకోరికప్రకారమా
మెకు గానవిద్యగఱపించిరి. పిమ్మటభూసురకుమారుఁ డొకనాఁడు రాత్రి ము

సుఖనట్టుటచే వేశ్యలయింటికిఁబోవవీలులేమి వానవెలిసినపిదప వెళ్లవచ్చుననితలంచి శయనగృహంబున శయ్యపైఁబండుకొని తలిపేచియుండెను. ఆసమయమునఁగనుఁగొని మగనివశంవదునిఁజేసుకొన నిదెయదనని యమ్ముదిత కడుముదమున మూర్తిఁగైకొన్న శృంగారమనంగా సేసికొని వీణియంబూని నాథునికెదురజెంగటంగలగదిలోఁ గూరుచుండి గానమునవీనులకు విందొనరించెను. ఆగాంధర్వరసమాధుర్యమునుఁ గర్ణగంధ్రములఁగ్రోలి గానప్రియుఁడగు నామానినీప్రియుఁడామచ్చెకంటి చతురతకచ్చెరువడివలపుఁగొని మనసునిలుపంజాలక దిగ్గునలేచి కులకాంతచెంతకరిగి బహుగతుల మెచ్చుకొనుచు నవ్విలాసినిం డాసితననుమన్నించుమని వేడుకొనియెను. అంతనాసుదతి నాధునకుదనయందు నిజముగనను రాగముగలిగిన దనితోఁచుటకు వేచి యనంతరమతనికి సుఖములిచ్చి సంతసింపంజేసి పిదప నతనికతివినయమున ననేకరీతుల నీతులుపదేశించి వేశ్యలవిడచునట్లు బాసఁజేయించి మంచిమార్గమునకు మరలించి నాఁడుమొదలు తననేర్పునసతినింగైవసముఁజేసికొని సర్వసుఖములు ననుభవించుచుండెను.”

ఈదంపతులిప్పుడును సకలసంపదలతోఁ దులదూగుచుఁ దామరతంపరై వర్ధిల్లుచున్నారు.

కథరచించుటలో రుచించుటకించుక మార్చి పెంచినందులకు మాచదురులు మమ్ముమన్నింతురని వినయమున వేడుకొనుచున్నారము.

ఇట్లు విన్నవించువిధేయులు	ముట్నూరి వేంకటసుబ్బారాయుడు, మంగిపూడి వేంకటశర్మ.

రాజలేఖ

చ॥ చదువులుకోటి నేర్చినను జాణతనంబు నమించియున్నఁ జ
క్కఁదనము చాలఁగల్గినను గానకళావిభవంబు లేనిచో
సదయులు గారు శ్యామలెడ సత్యముగా మగవారు; స్త్రీలకున్
సదమలగానతంత్రిమె వశంవదచిత్తులఁ జేయుఁ గాంతులన్॥

ప్రపంచమునందుఁ బుణ్యప్రదములనియెన్నంబడు సప్తపురములలో నొ డవదిగ గణింపంబడు మధురయను పురము నొకప్పుడు రాజశేఖరుఁడను రా ఖరుండు పరిపాలించుచుండెను. అతనికి సతనునికి రతివలెఁ జక్కఁదనము చక్కనైన రాజముఖియనుకులకాంత యిల్లాలై యుండెను. ఆదంపతులకు సం తానకాంక్షయుదయించిన వెనుకఁ జాలకాలమునకు వారికి నోఁచిన నోము లపంటయై రాజముఖిగారాబుకడుపుపంటయై కాంతికి రాజలేఖయై రాజలేఖ యనుబాలిక యొకర్తె యగుటయు కానకకన్న సంతానమగుటయు సకలసంపద లునమరియుండుటయు నారాజలేఖయెడఁ దల్లిదండ్రులకుఁ గూరిములును గా రాములును నానాటఁ బెచ్చుపెరుగుచుఁ గారణములై తమముద్దులపట్టికి ముద్దు లుముచ్చటలును దప్పక చెల్లించుచుండిరి. ఇట్లు సరిలేనిగోముఁ జెందఁబడుచు నాబాలిక బాలకలానిధిపోలిక దినదినాభివృద్ధిఁ గాంచుచు నైసర్గికప్రియమ కలదైయుండెను. దేశమంతయుఁ దగినంత నాగరికతగల స్థితిలో లేనందున నా కాలమునందువలె నాకాలమునందును స్త్రీలకుఁగాని పురుషులకుఁగాని స్త్రీవిద్య యందాదరమును నభిమానమును నంతగా లేవుగాని రాజశేఖరుండు నవనాగరికు లలోఁ జేరినవాఁడగుటనో మరియేకారణముననో తనకూఁతును కుమారినిఁ జదివిం లోకజ్ఞానమును శాస్త్రజ్ఞానమును నెరిఁగిన యొకయొజ్జచే నవ...

త్రిము యుక్తకాలముననె చేయించెను. దేశాచారబలమో ఛాందసులగు పూర్వ
వారనవలె నప్పటిపరిజనులలో దృఢముగనలమిన మూఢాచారబలమో చెప్పఁజాల
ను గాని సంగీతసాహిత్యములలోఁ బ్రధానమనఁదగు గానవిద్య నేర్చిన పురుషుల
యందే యక్కాలమునందు నిరాదరణబుద్ధి మునుఁ గలిగియున్న దన నింక నెంత
టి వదువరులగు స్త్రీలకును సంగీతముఁ జెప్పుకొనుటతప్పుగాను నర్తనముఁగఱచు
టపకీర్తిగాను నభినయమభ్యసనము చేయుటపాపముగానుఁ దోచుచుండుట చే
మియాశ్చర్యము? ఆ హేతువుచేతనె మనకథానాయకియగు రాజలక్ష్మి సంగీ
తాభినయములయందుఁ దనకెంతయభిలాషయున్నను నావిద్యలఁగఱచుట కను
వుపడదయ్యెను. గాని తక్కినవిద్యలయందారితేరి విదుషీమణియై ప్రసిద్ధికెక్కి
నాస్థాబ జవ్వనమునఁ బొల్చియుండెను. మనరాష్ట్రమున కనతిదూరమున రా
మనాథపురమను నొకనగరముండెను. దానికి మనయీకథ జరుగుకాలమున ర
ఘుపతివర్మయను నరపతి యధిపతియైయుండెను. అతనికి రాజ్యలక్ష్మియనుక
లవాణి రాణియయ్యెను. ఆదంపతులకు దామోదరవర్మయను పుత్రుఁడు కల
డు. అతండు సకలశాస్త్రములను సాంతముగఁ జదివినవాఁడు కాకున్న మానెఁ
గాని ప్రతివిద్యయందును గొంతకొంతపరిశ్రమయు మాత్రము కలవాఁడు కాక
పోలేదు. గొప్పవంశమున జనియించినను దండ్రి విద్యాధికుఁడైనను నితండు
మాత్రము విద్యాపరిపూర్ణుఁడు కానివాఁడగుటకుఁ గారణము తల్లియగు రాజ్యల
క్ష్మి రాజ్యలక్ష్మితోఁ గూడ నీతని శైశవదశయందు రఘుపతివర్మను విడచుట
యే; సిరియును మనోహరియు నేకకాలముననె తన్నుఁ బాసిపోవుటచే బల
వంతముగ వలవంతనొందుచు గౌరవముగాఁ గాలక్షేపముచేయుటయే కష్టము
గనుండుటచేతఁ గాబోలును. పాపము! రఘుపతివర్మ తనపుత్రుని విద్యావిష
యమై విశేషముగ శ్రద్ధవహింపలేనివాఁడాయెను. ఆకారణమున దామోదరవ
ర్మ విద్యలయందుఁ బూర్ణుఁడు కాకపోయినను జదరంగము నేత్తము జూదము
మున్నగు విద్యలయందుమాత్రము పరిపూర్ణుఁడై శ్రీమంతులగర్భమున జనించి గా
రాబముగఁ బెరుగువారివలెనె సుకుమారుఁడై జనని గతించిన నాటనుండియుఁ దండ్రియు

రింతగా రాముఁడు ప్రేమచూపుటచే నింట నే పనియు నేర్పక స్వైరవిహారుఁడై సంచ రించుటం జేసి మిగుల సోమరియై పదునెనిమిదేండ్లు నిండియుండెను.

రాజశేఖరుండు తనకుమారిపట్టికిఁ బదియాఱవ ప్రాయము సంభవించునప్పటి నుండియుఁ దనయందనందనునకిచ్చి యతివైభవముగ వైవాహికమహోత్సవం బు నొనర్ప నెంచుచుండెను. గాని తనమఱఁదియగు రఘుపతివర్మ తనకుమారునికి మున్ని వివాహము నేకపత్నీవ్రతము దీనదోపదేశముచు నతనిమిత్రులకందరికి వి వాహమైనట్లు ... నిట్టి కార్యము బహుశ్లాఘనీయమని చెప్పించు చుండెను. ... రింపఁదయిల్లా నను నప్పుడప్పుడు రఘుపతివర్మ చేయు ముఖస్తోత్రము లను బట్టి యాతనిదీనతను జాలిపడి యెల్లప్పుడుఁ జెవినిల్లుగట్టుకొని "యెల్లకథము ల నాలుఁచే మఱపిల్లనుఁ దగినవాఁడు. రాజ్యహీనుఁడైన యాతనికిఁ గన్యక నిచ్చి యెట్టులుంటి వారినిఁ జేయుటయే మనకుఁ బరమధర్మము. ఆపదలువచ్చిన ప్పుడాదరించినవారే మిత్రులు. మిత్రులు గాని సంపదలుగలనాడు చేరవచ్చువారు మి త్రులు గారు గదా! పాపము! సీతాసోదరి రాజ్యలక్ష్మియే యున్న యెడల నేనింతగా జెప్పనక్కరయుండదు గాని మీకిపుడామె మన నత్యదాచేయుదురేని యాపని నా వల్ల నెఱవేరని పాపఫలంబులం గాకుండునట్లు నిందలుపన్నెదరు. లోకము మాయ మాయమని తెలిసినదే గావున లోకమును వెఱచి యింతగాఁ జెప్పవలసివచ్చినది. మనదామాధవుండు ధనాఢ్యుండు గాఁడని శంకింపనవసరము లేదు. ధనవంతులు దరిద్రులగుటయు దరిద్రులు ధనవంతులగుటయు మనము చూచుచునే యున్నా ముకదా! అది దైవయత్నము గాని మానుషప్రయత్నము గాదు. దైవము సహకరిం చెనేని నిరుపేదయు శ్రీమంతుండు కావచ్చును. ప్రతికూలించెనేని శ్రీమంతు డును నిరుపేద కావచ్చును. మరియును మనకుఁ బుత్రసంతతి లేదు కనుక మనపు త్రిక నాదామాధవునికిచ్చి పెండ్లిచేసి యాతనిని మనయింటనే యిల్లరికముంచు కొందము. అల్లుఁడైననుఁ బుత్రుఁడైనను మనకతఁడేగా గుఱు. ఇప్పుడెవండున న్న తనమగుటచే నల్లరిపనులు చేయుచున్నాడని వినుచున్నాము గాని వానితో మొకయేటికంటె నొకయేఁడు పెనఁబడినకొలఁది తెలిసిన ...

వగును. చిన్నతనమున నల్లరిపిల్లరిగాఁదిరిగితిరిగి వయసువచ్చినపిమ్మట నెందరు పిల్లలుబుద్ధిమంతులై సంసారములుచక్కఁబెట్టుకొనుచుండుటలేదు? మనమిపుడు మాటఁదక్కించుకొనకపోవుటేగాని వానికెట్లయినఁ బెండ్లికాకమానదు. లోక మునందందరును భాగ్యవంతులేయుందురా? బీదలకుమాత్రము పెండ్లిండ్లుకాక యుండునా? మీ రెన్ని సంబంధములఁదెచ్చినను నిట్టిసంబంధము కుదురునా? "చేసినసంబంధము నేచేయు" మన్న సామెత వినలేదా? నోటికిని జేతికిని నెం తలిలేని యిట్టిసంబంధమును విడనాడి యితరులతోఁ జుట్టరికము సేయవలసివచ్చె నే ని యెన్ని పాట్లుపడవలయునో మీ రెఱుంగరా? ముందుఁగాలశీలములఁ జక్కఁగా విచారింపవలయునుగదా? సదాచారసాంప్రదాయాదులు విమర్శింపక కన్యకని చ్చుటధర్మముగాదుగదా? తోడంబుట్టినయామె గిట్టుటచేగదా! రాజశేఖరుండు పెట్టినతనముకొడిగట్టి తనపట్టిని మేనల్లునిచేతిలోఁబెట్టక రఘుపతివర్మతోడి జుట్టరికము విడగొట్టుచున్నాడని పలుగాకిలోకులు మిమ్ములనుమాత్రము గట్టిపె ట్టక విడిచిపెట్టుదురనుకున్నారా? ఇన్ని గొడవలేల? నామాటలువిని మీకిష్టమై నయెడల మనచిన్నదానిని దామోదరునికిచ్చి వివాహముఁగావింపుఁడు అనిపలు మారు పోరుచుండుటచేతను గాదిలిసోదరియగు రాజ్యలక్ష్మిమాటఁదలంచినపుడె జిత్తముకరఁగి రఘుపతివర్మమీఁదను జిరుతవాఁడగు దామోదరవర్మమీఁద గడలేనికనికరముకలిగి తలపోతలకుఁజొచ్చి తలంపున నేమనితలంచుకొనెనో యామగాని రాజశేఖరుండు చివరకుఁ దనయంతరాత్మనే మగల్చుకొనఁగల వాఁడై రాజలేఖను మేనల్లునికిచ్చి పరిణయమునుఁగావించి యల్లునిఁ దనపుర మునకు రాజుగఁజేసి యభినవదంపతులఁ దనయింటనెయుంచుకొని సర్వైశ్వర్య ములుగలిగి యల్లుఁడునుఁ గూతురును నభివృద్ధినొందుచుండ సకలవైభవములఁ జెలారఁగాంచుచు నానందసాగరమునం దోలలాడఁగంపెడాసతో నుం డె.

దామోదరుండు దామోదరుఁడై పెండ్లియైనదిమొదలు మొదలుచెడిరా ... పెద్దలైనవారలయందే చిత్తము.

నిల్పి యథేచ్ఛముగ నిచ్చనిచ్చలు నిచ్ఛకల్లదీర్చుకొనుచు నిత్యపెండ్లిం బచ్చవైకములేకుండ విచ్చలవిడిగ వెచ్చంబెట్టుచుండెను. ఎప్పుడుచూచినను నాతని కొలువుకూటపు మాటలవారితోడను బాటలవారితోడను వారకామినులతోడను జారభామినులతోడను గుంటెనీలతోడను గోడిసీలతోడను గాణలతోడను జాణలతోడను నటులతోడను విటులతోడను జూదరులతోడను సోమరులతోడను బరిహాసకులతోడను బరిమాచకులతోడను నిండియుండును. మానము నత్తము నయమున నెయ్యమున నెంతచెప్పినను వినడు. రాణియగు రాజలేఖ యందేమైన మక్కువనిల్పినాయనన్నం బాపమా మొండలపడు. ఆమెమందిరము నకడుగిడడు. ఆమెను గన్నులారంజూచియైనంజూడడు. మిత్రులును జ్ఞా ములును మోమోటమునను దమయందంతటిగౌరవంబు నతండునిల్పినాడను సంశయమునను సొక్కరును నిదిమంచిదికాదని నొక్కిచెప్పిరి. ఇప్పథంబున బాత్రిగావిధముదప్పి ప్రవర్తించుమగని దుర్గుణములంగని యాహా! యామె యెంతటిసుగుణవంతురాలోగాని రాజలేఖయుదియంబైన నతనినిరోయదు. కలయందును నాతనినిందింపందలంపనైనం దలంపదు. నెచ్చెలులకైన దనయవస్థను గురించి యించుకయుం జెప్పదు. తల్లిదండ్రులకట్టివానికిం దన్నుం గట్టిపెట్టిరని వలవంతైనంగుందదు. తాను తొలిజన్మమునం జేసిన కర్మచయంబీతీరున ఫలించెననియు నిదియెల్ల ననుభవింపక తీరదనియు దైవశాసనము దప్పింప మనుజమాత్రులకుం దరంబుగాదనియుం దలంచుచుం దనపతిని సన్మతినింగా ననుగ్రహింపుమని యనేకవిధంబుల సర్వేశ్వరుని సదాస్మరియించుచుండును. స్త్రీత్వముగలవారికెంతలాపదలును భయాస్పదములుగావుగదా!

అంతకంతకు సంగీతమునందధికానురాగముగలవాడై దామోదరవర్మ ప్రతిదినమును నాటవెలందులం దనమందిరమునకురప్పించుకొనుచు వారియాటలకును బాటలకును లాస్యములకును హాస్యములకును హర్షించుచు వారలతోడిదె లోకమై వర్తింపుచుం దుదకు వారకాంతలవలెం గులకాంతలు తమకాంతులంగరగింపంజాలరనియు పలపింప నేరరనియు నెంతటిగాణలైనను వారాంగనలవలెం

గలాంగనలు వలంతులుగాఁగనియుఁ దలఁచి భోగకాంక్ష నెడి భోగమే యిం
ద్రియభోగముగ భావించి పాలనకై చేయునట్టి వేశ్యలనింటనె కాపురముగా నుంచు
చుండెను.

రాజశేఖర రాజుగారి మానసంబు గానామృత పానంబు లీనంబగుటఁ దెలిసి
గాని యెట్టులైనఁ దన వశవర్తిగఁ జేసి చెప్పించి యాతనిఁ దనవశము చేసికొని
సుఖింపవలెనని యా హస్తి [illegible] ను రాజనచేసినది తండ్రికోర్కె నాడు
చక్కని యు [illegible]

"పరిణయమైనది మొదలు నా మనో [illegible]
యిందిరను [illegible] నాతోఁ మాటలాడఁడు. నాకండ్లెదుటఁ జూడ
కడు. ఇదియేమి పాపమో గాని నాకెటువంటి [illegible] కట్టుడు. దీనికంత
యును గాయకురాండ్ర వేలయుల యాటపాటలను హావభావములను వారి దగ్గర
టకును వలచి తలఁచి పరవశులగుటయే యని తోచుచున్నయది. "పొరుగింటి పుల్ల
కూర రుచి" యన్నట్లు నా వల్లభునకు నా చెప్పులును నా చక్కఁదనమును నా వి
నయములును బూటకపుమాటలును తెచ్చికోలు వలపు [illegible] సంతోషదా
యకములైనవి. మావాడు వలచిన వారి కాంతలలో నొక్కతెయు రూపమునఁ
గాని వలపించుటలోఁ గాని నాతో సమమువచ్చు యువతి లేదని నా చెలిమికత్తియ
లెల్లఁ బలుమారులనుచుందురు. అయిన నేమి? "పెరటిచెట్టు మందునకు రాదు"
గదా? మరి వారలకడ సమస్త భూషణముల చేతములఁ గరచు సంగీతమొక్కటియే మా
త్రము నాకన్న విశేషము కానవచ్చుచున్నది. అందుచేతనె నాచేతోవిభుడు
నేతమును వారలపైనుండి మరల్పఁజాలకున్నవాఁడు. ఇదియే నాకుఁగల గొప్ప
లోపము. కావున నిప్పుడెట్లయినను నేరు టెరుఁగకయుండ హృద్యంబగు గానవి
ద్యఁ గరచి నా విభునకు నా నిపుణతఁ గనఁబరచి కైవసము చేసికొనవలయును. ఇది
యొకటె స్వయగనుపాయము. ఈవిధంబునంగాని నా మనోహరుఁ డొండొక చం
దంబున నాకుందక్కఁడు." అని యాలోచించి యట్లు చేయుటకు నిశ్చయించి
ఘ్రాణపదముగ వర్తించునొక దాసినిఁ జేరఁబిలచి తన యుదంతంబు సాంతముగ

నా కాంతను నేఁగాంచి వారి సాయమున నాగవాసములలో నెల్ల పేటియని వి
నుల సినుతికెక్కిన యొక వేశ్యములకు నాయకురాలగు మంజువాణియను నొక
వారకాంతను విజయనగరమునుండి తెప్పించి తనమందిరమున నుండనియమిం
చి యానాత్రికడ నృత్త గీతాభినయములభ్యసించుచుఁ గొన్ని నెలలకుఁ దౌర్యత్రి
కమునం దసమానురాలై గొబ్బునఁ జాల ప్రసిద్ధినొందెను. ఒక నాఁడా భోగకాం
తనుఁజూచి "సఖీ! మంజువాణీ!" నేను నీయొద్ద నేర్చిన విద్య సార్థకముగా నీ
యూరనె యొక సంగ్రహించి [illegible] కోర్కె
యున్నయది. ఇందుకు నీ మేళము వారి నందరిని రప్పింపవలయును. నేను న
వారంగనవలెనె యభినయించుచుందును. నాయాసమును నా నైపుణ్యమునఁ గాంచు
కొనుచు మేళముఁ జేయుచుందును. నీ కీ [illegible] నక్కిఁటితియు భయమే
ను సంశయము గావలదు. నాయీ మనోభిలాషముఁ దప్పక తీర్పవలయును. నావ
నోరథము తీరిన వెనుక నీకువలయునన్ని సొమ్ములనుఁ గోరినంత ధనమునుఁ గా
నుకగా నొసంగెదను." అని మిగుల వేఁడుకొనుటయు నామంజువాణి తమపన్న
గడనా జెరింగిరఁ దప్పక నేటువాటిల్లునని నీపని తనవల్లఁ గాదనియుఁ జెప్పె
ను గాని రాజలేఖ వలవనిబలవంతపెట్టుటచే మోమోటమున రాణిమాటఁ దీసి
యంజాలకయు ధనాశవలనను నెట్టకేలకు సమ్మతించి తనమేళమునంతను రప్పిం
యాపురంబున నొకకుమ్మరివారియింట బసఁజేయించి యానంగతి రాణికి నెరి
గించెను. రాజలేఖయు సంతోషించి యానాటిరాత్రి కడురహస్యముగ మం
జువాణితోడ మందిరము వెడలి కులాలగృహంబునకరిగి సమయము వేచియుం
తమ మేళములోని విదూషకునితోడఁ గొంతిమంత్రిసమీడి రాజుకడ కేగి నంటెను.
అంతనతండు చని "విజయనగరమునుండి యొక మేటినాగవాసము వచ్చినదనియు
నా మేళమునకు నాయకురాలై చంద్రరేఖయను మోహనాంగి కలదనియు గాం
ధర్వవిద్య నాచెలువను [illegible]
లవ్వదయా [illegible] బురుష
[illegible] దేవరచిత్తము" అనియుఁ బ్

భువు గారికిఁ దమ రాక విశదముఁ గావించెను.

కడుంగడు గానప్రియుండును మీఁదుమిక్కిలి గణికాప్రియుండును నగుటచే నాపలుకులు చెవులంబడినతోడనే రసాయనప్రాయములై దామోదరవర్మ నామోదరసనిమగ్నునిఁ జేసినవి. అంతటి పరమానందపరవశత్వమునందియాతండు కొండొక సేపునకుఁ జిత్తముఁ దనవశముఁ జేసికొని యారాత్రియ సభ జరుగుట కనుజ్ఞ నోడ వీడియంబుఁ గూడఁ బుత్తెంచి యానాఁటి కంతటితోఁ గొలువుచాలించి యెప్పుడు భానుఁడస్తమించునాయని చిత్తమున మొందుచుండెను. లోకములో వ్యామోహమన్న నిట్టిదియే కదా!

రాజలేఖయు రాజుగారి ముదలకెదురుచూచుచు హాస్యకానిరాక నారయుచుండ వాఁడును నరుదెంచి "అమ్మా! తమరానతిచ్చినప్రకార మయ్యగారికి విన్నపమంపితిని. ప్రభువువారునుఁ దమవిద్యావైశద్యము నాగయుటకే తమకపడుచున్నవారు. ఈరేయి తప్పక సభ జరిగింపవలయును. గానమేళమును సర్వసిద్ధముగనుంచుమని యనుజ్ఞనొసంగినారు. కావునఁ దామునుఁ దైనేసికొని యాయితము గావలయును. నేను మేళమునంతయు సిద్ధపరచెదను" అని చెప్పి తనపనిలో వర్తింపఁ దానేగెను.

రాజలేఖయు సర్వభూషణభూషితాంగియై జగన్మోహినియో యనఁ బ్రకాశించుచుఁ దనమనోరథము భంగముగాకుండ సమకూరఁజేయుటకునుఁ దనకు నాటిసభలో విజయముఁ జేకూరఁజేయుటకునుఁ దనయిలువేలుపు నారాధించి పయనమై మేళంబుతోఁ జంగూడఁ గనుచీకటిపడువరకె సభాభవనమునుఁ బ్రవేశించియుండెను. రాజునుఁ దన సంగాతకాండ్రతోఁ గూడ సూర్యాస్తమయసమయమగుసరికె భోజనాదికములాచరించి విలువగలవలువలను వెలలేని తొడవులనుఁ దాల్చి సమధికోల్లాసంబున బయలుదేరి హయములఁ బూన్చిన శకటంబుల నాసీనులై వచ్చి సభాస్థానంబునంగల పీఠంబుల నలంకరించిరి. పిదప నొకనిముసమునకె "పాటనారంభింపవలసిన" దని మేళనాయకికి నుత్తరువు కానయ్యెను. అంతట రాజలేఖయు సర్వజనవశీకరణార్థంబుగఁ బ్రయోగించు

మంత్రరాజోచ్చాటనంబన మనఃకమలంబున క్షణమాత్రము పరదేవతాచర[ణ]
స్మరణం బాచరించి రసికతాగుణనిర్జిత రతిరాజగు రాజునకును సకలసుగు[ణ]
భాజను లగుసభాజనులకును విమలనినదాపహసిత సకలమృదంగంబగు మృదం[గ]
మునకును గ్రమంబున నమస్కరణంబులు గావించి నిజమనోహరవశీకరణార్థ
బుగ సంగీతప్రసంగం బెసంగించు నుత్సాహమున

సీ॥ కలికివీణియమీఁది గవిసెన నెడలించి చెఱఁగునఁ గాయలు మెఱయఁదుడి[చి]
చక్కగా శ్రుతిఁ గూడ సారెల్లనన్ మెత్తి మెల్లనఁ దంత్రులు మేళవించి
చెల్వమై మీటుచు జీవాళి ప్రట్టించి కరకంకణంబులు కరము మొరయ
సప్తస్వరములు మూర్ఛనలిర్వదొకటియుఁ గ్రాలుముప్పదిరెండు రాగములను

ఆ॥వె॥ వానిమిశ్రములను వరశుద్ధసారంగ
మేళనముల నేర్పు మెఱసిబుధుల
మనములలర మంద్రమధ్యమతారక
మానసగతి నెరపె గానసరణి॥

చ॥ మలయము మ రాజలేఖ ఘనమర్దళనాదముఁ దాళనాదముల్
గలితవసంతకాల కలకంఠవినిర్జిత కంఠనాదముల్
లలితకరాబ్జకంకణ నినాదము వీణియ మేలినాదముల్
గలసి చెలంగ జంత్రమున గాత్రమునన్ వెలయించె గానమున్॥

క॥ మృదుమధురలలితపదములఁ
బదములఁ బద్యములఁ గూర్చి భాసురఫణితిన్
ముదమున దామోదరుపై
సుదతీరత్నంబు పాడెఁ జోద్యంబలరన్॥

ఈకరణి నాతరుణి గాంధర్వవిద్యాసరణి నెరపుటయు

క॥ ఆగాననినదవిభవము
రాగాంబుధి ముంచి యెత్తె రసికుల నెల్లన్
బాగ సరగములా

భోగేచ్ఛను బాడమఁజేసెఁ బురుషులకెల్లన్

క॥ ముగుదలునుఁ జేష్టలుడిగిరి
మృగములుమదిఁజొక్కి సంచరించెను మోహిదుల్
దిగఁబాములాడె జగమును
దగులమ్మున మరచియుండె దామోదరుఁడున్॥

అనంతరమున మర్దళవాద్య రవహృద్య తాళానవద్య నాట్యవిద్యాఁ జోద్యంబుగఁ బ్రవిస్తరించి నెరపందలంచి

ఉ॥ ఘనకచకేభరం బలఁతికౌనువడంకఁగ మేలిబావిలీల్
చనుఁగవఁ బాలహారములు సందిటదండలుఁ దూగియాడఁగా
మానములు మోహసాగరనిమగ్నములై సభికుల్ చెలంగ న
ర్తనమును రాజలేఖ చతురత్వమెలర్ప నొనర్చెఁ దత్తఱిన్॥

ఇట్లు కరమాశ్చర్యకరముగ నృత్యాభినయంబులు మనోహరంబుగనొనర్చిన నారాజముఖి తౌర్యత్రికంబును గాంచి దామోదరవర్మ యమందానందకందళిత హృదయారవిందుఁడై యమ్మంజువాణిచేయు మంజువాణి నలువరాణియగువాణియో గంధర్వసుందరీమణియో యప్సరస్త్రీశిఖామణియో యని యమృతసాగరనిమగ్నుఁడై నేత్రంబులును శ్రోత్రంబులును మాయాపణ్యస్త్రీకైసంబులుఁజేసి చిత్రపటంబుచందంబునఁ జేష్టలుదక్కియుండెను. సభ్యులు నచేగినతలై యానందరససాగరంబునం దోళ్ళాడుచు యనేకరీతుల నానాతి బ్రస్తుతించిరి.

అంతఁగొంతసేపటికి రాజుగారి యాజ్ఞానుసారముగ సభసమాప్తము కాను. రాజలేఖకు విలువగల కనకాంబరంబులును, వెలలేనిరత్నాభరణంబులు, గణింపరాని ధనమును, కర్పూరతాంబూలసహితంబుగ బహుమానములొసఁగిరెను. రాజును, మిత్రులును బురజనులును సభాసదనంబునువిడిచి నిజనమందిరంబుల కరుగుదెంచిరి. రాజలేఖయు మేళమువారితోడఁ దనమునకేగెను.

దామోదరవర్మ సంగీతసభాసద్మంబున మాయావేశ్యాకాంతయగు రాజలేఖయొక్క రూపరేఖావిలాసంబులఁ గనుంగొన్న క్షణంబుమొదలు మదనశరనిర్భిన్నహృదయుండై పరిపరిదెరంగులఁ బరితపించుచు నమ్మ్రించుబోణి గానవిద్యాప్రవీణతకును భరతశాస్త్రనైపుణ్యతకును జాణతనంబునకును నరుదందుచు నానందమునందుచు నడుమనడుమ నావెలయాలి కంఠస్వరంబుపోలిక తనయిల్లాలగు రాజలేఖ గళస్వరంబు నించుక పోలియున్నదని యనుకొనుచు నెట్లయిన నాసుందరీరత్నముతోడి పొందుసేయందలంచి తొందరనొందుచు క్షణములు జాములుగ నెంచుచు నాగడియ లెట్టెటోగడపి సభచాలించి మిత్రనికరముతోడ నశ్వశకటారోహణుండై మోహపరవశంబగు దేహముతో చిత్తకాంతాధరాయత్తంబగు చిత్తంబుతో విన్నదనంబునకు సదనంబగు వదనంబుతో విలోలంబులగు సకలాంగంబులతో శయ్యాగృహంబునం బ్రవేశించెను. నిద్రాసమయంబగుటచే మిత్రులందరు నెవరిశయ్యలయందు వారు శయనించి నిద్రించుచుండిరి. దామోదరవర్మయుఁ దనతల్పంబునంబవళించి పంచశరశరపీడితహృదయుఁడగుటచే నెంతకును నిద్దురపట్టక నెచ్చెలుల కందరకును నిద్రవచ్చునందాకఁ దానును నిదురించువానిఁబోలెఁ బరుండియుండి శయ్యపైనిటునటు నాలుగైదుమారులు పొరలి నేఁడెంతకును దెల్లవారదోయని తలంచుచు మెల్లనలేచి గడియారము నొద్దకుఁజని వేళఁజూచి మరల శయ్యకడకరుదెంచి యటనుండి మరలి దొడ్డితలుపులు తెరచి పెరటిలోనికరిగి యాకసమువంకంగని తారలఁజిలకించి యటనుండికదలి మరల శయ్యకడకును నక్కడినుండి గడియారముచెంతకును నచ్చోటనుంచి పెరటిలోనికిని రెండుమూడుమారులు తిరిగితిరిగి తుదకుఁ బ్రాణముపిసిని పానుపుపైఁబరుండి చంద్రరేఖనుఁదలంచుచు నప్పుడేచని యుచ్చెలియంగలయందలంచుచు మరల నంతటిసాహసమునకు మనంబునలజ్జించుచు నిత్తెరంగునఁ గాముకజనోచితంబులగు వేదనలఁబొరయుచు భగవానుఁడగు భానుని రాకఁగోరుచుఁ ద్వరపడుచుండెను.

అంతనొక్కింతసేపటికి రాజలేఖ

లకని పలుకు గగనభారతి కంఠధ్వనియో యన మందిరాంగణమునుండి తూ
ర్పునివినవచ్చెను. మదనజ్వరపీడితుండగు దామోదరవర్మ సకలాంగంబులు
తెల్లవారెనని చూపుటకో యన దిక్కులు తెలతెలవారెను. పద్మినీకాం
తవియోగజనిత విరహక్లేశభర మనుభవించిన పాంథుండగుటం గృత్రిమవారవ
నితాజనితాతిశయతాప మనుభవించు దామోదరుని యవస్థకు మనసుకరగి వే
మి చనుదెంచెనో యన జగముచుట్టము పొడుపుకొండమీదం బొటుక్కొన
చెను. కపటధనకామినిపై దామోదరుండిట్లై రాగముంగలిగి యున్నాడ
లిచియం జేయుటకో యనం బద్మబాంధవుండు రాగసహితుండై చెలంగుచుం
డెను. సకలజనులునుం దమతమకృత్యములం బ్రవేశించుచుండిరి.

ఇట్లు తెల్లవారిన దామోదరవర్మ యెట్టట్టో ముఖప్రక్షాళనాది కాల్యకర
ణీయంబులు నిర్వర్తించి యొకరహస్యగృహంబున కరుదెంచి శశిలేఖావేశములో
దూతకుని రావించి వానిముఖంబున నావెలవెలందితోడం గామక్రీడల నో
లాడం దనకుంగల తలంపెరింగింపందలంచి యట్లుచేసెను. హాస్యకాడున్నుం బ్రి
యోత్తమ మేమిచెప్పుటకును నపాయముతోచక వ్యతిరేకములు పలికిన స్వప్రం
చమిచేయునో యనుభయమున వల్లెయని యంగీకారసూచకంబుగం బలికి యా
చోటనుండి వచ్చుచుం దానొనర్చినయపరాధమునకుం దనవల్ల రాజలేఖకేమికీ
డుమూడనున్నదోయని భయమందుచు బసలోనికివచ్చి రాజలేఖయెదుటకు రా
లేక తనలోందానె మించినపనికిం జింతించుచుండెను. రాజలేఖయు వాని
ముఖలక్షణంబులు పరీక్షించి యాతండు మనంబున నేమికతంబుననో బెగడొందు
చున్నట్లు కనిపెట్టి జరిగినవృత్తాంతమంతయు నడిగి తెలిసికొని యందువలనేమి
యు భంగములేదనిచెప్పి వానిభయముం దీర్చి నాటిరేయి తప్పక ప్రభువుగారి
యాజ్ఞాప్రకారముగం జంద్రరేఖ ప్రవర్తింపంగలనని విన్నవించి రమ్మని యం
పవాడును మరలంజని రాజునకు రాజలేఖయుదంతమును విన్నవించిన నతం
డు నిరుపేదకు నిక్షేపంబుదొరకిన చందంబున డెందంబున మందంబగు నానం
దంబునొంది సూర్యాస్తమయసమయమును వేచియుండి యంతవరకును శృంగా

రవనవిహారములచేతను, నాటపాటలచేతను, సంగీతహాస్య క్రీడాదికములచేతను ప్రొద్దుపుచ్చుచుండెను.

దామోదరవర్మ నేఁడు మొదలు వారాంగనల సహవాసమిట్లు విడువంగ లండని యెఱింగించు భంగిని కమలాప్తుండు కమలినీకామినీమణుల సాంగత్యంబు వీడంబాసి పగలెల్ల బద్మినీసంపర్కంబునం జేసి సంభవించిన పాపపరిహారార్థమో యనఁ బడమటిసముద్రమునఁ గ్రుంకెను. మాయాగణికాంగనలగన్న దామోదరవర్మ నిట్లు మోహాంధకారంబు గ్రమ్మినట్లు గాఢాంధకారమెల్ల యెడల వెల్లివిరిసెను. అంతకుమున్నె దామోదరవర్మ శయనగృహంబును నలంకరింపంజేసి పన్నీటజలకమాడి కనకాంబరంబులు గట్టి పరిసరంబులును మణిభూషణంబులునుఁ దాలిచి శ్రీగంధాది బంధురసుగంధద్రవ్యములను సుత్తమములగు నత్తరువులను నలంది భోజనతాంబూలాదికము నొనరించి చంద్రరేఖరాకకు రాకాచంద్రునిరాకకుఁ జకోరములవలె నేచియుండెను. చంద్రరేఖయుఁ జలకమాడి శుభ్రచేలమును ధరించి తొల్లింటివట్ల యిష్టదేవతం బ్రార్థించి మేలిముసుంగువైచి జగన్మోహినియో యనఁ జెలంగుచు రాజనియాత క్రీడాసౌధంబునకు నరుగుదెంచెను.*

* * * *

“ఆహాహా! చంద్రరేఖసౌందర్య మెంతసంస్తవనీయము? నేనెందఱో వారసుందరులనుఁ జూచితినిగాని యీయిందుముఖి కెనవచ్చు నందకత్తె నెందునుఁ గానను. ఆమొగము నందమును నగవు చందమును నడతీరును జడసొగసును కనుల సొంపును వీనుల సొంపునుఁ గరముల బాగునుఁ జికురముల లాగును నెంతకైన బాగడదగినది. ఆసుకుమారి సౌకుమార్యమునుఁ గడుఁ శ్లాఘనీయము. సౌకుమార్యమేయన నేల? చక్కఁదనమునకెనయగు జవ్వనమును దానికిఁ జాలినజాణతనమును దానికనుగుణమగు సరసగుణమును దానికిఁదగిన చదువరితనమునుఁ గలిగియుండుటచే శీతలమును సౌరభమును స్వచ్ఛమును మృదులమును మనోజ్ఞమును నగు మలయమారుతమువలె నెల్లర హృదయముల నలరించి యాకర్షించు నావారకాంతయే సర్వజనశ్లాఘాపాత్రి మైనది. సౌందర్య సౌకుమార్యాదులకేమిగా

ని యొకలికి వినయములును విలాసములును నేరుపులును గారాములును ముద్దులును ముచ్చటలును మచ్చికలును మన్ననలును వగలును ఒద్దికలును వలపులును సొలపులును మరెయే వెలవెలందులయందునుం గానరావు. ఇంతచనువిచ్చు చెలువలును నింతమనసిచ్చు చెలియలునుం గులకాంతలయందును నరుదు. ఔరా! వారసుందరులయందుంగూడ నింతటి సౌశీల్యముగలవారలుందురా? కులకాంతలకడ నిన్ని సుగుణములె యున్నచో నిక నాసౌఖ్యము చెప్పనా? అక్కటా! యెక్కడిమాట! అంతటిమహాభాగ్య మెంతటివారికి? అదిమిగులదుర్లభము. కాననే నావంటి నవనాగరికశిఖామణులందఱు నిరంతరము వేశ్యాసుందరుల పొందుగోరుచుందురు. పలుపలుకులేల? కలకాలమట్టి కులుకులాడితోడి పీడనిచెలిమిచేసిన ప్రోడయగువాని జవ్వనమే జవ్వనము. వానిజీవనమే జీవనము. వానిజన్మమే జన్మము. నాసొమ్మెల్ల వమ్మైనను నారాజ్యము పూజ్యమైననుం గానిమ్ము. నేనాయాటబోటినెడంబాసి క్షణమైన వలపునిలుపంజాలను. నేండా చంద్రరేఖ వ్రతభంగమైన నగుంగాక? ఇప్పుడే యామెయొప్పుల కుప్పను రప్పించి దానితోడనె సొగటాలో నెత్తమో యాడుదుముం బ్రొద్దుపుచ్చెదను." అనుచు మరునాండుదయమున దామోదరవర్మ విహారమందిరమున బంగారుగద్దియం గూరుచుండి యాలోచించుకొనుచు సేవకునింబిలిచి తానునిశ్చయించుకొన్న ప్రకారము వారాంగనను వర్తమానమంపెను.

మరికొంతసేపటికి భటుండొకరుగుదెంచి "స్వామీ! కులాలగేహంబుననున్న మేళమువారు నేటివేకువజాముననె పయనమై యెటకోయేగినారంట? యెక్కడకరిగిరో యెవ్వరునెఱుంగరంట!" అని విన్నవించినతోడనే దామోదరవర్మ చిత్తముతత్తరిల్ల నచేతనుండై కొంతసేపటికి నొడలెఱింగి సేవకునింజూచి విస్మయముతో నిజమేనా? యని ముమ్మారడిగెను. నిక్కమే! యని మరల వాఁడుత్తరము జెప్పెను.

ఆమాటలువిన్న దామోదరుని హృదయమపుడెట్లుండెనో వ్రాయనెవ్వరివశము? రసజ్ఞులగు మాచదువరు లిందలియర్థాగ్ర మనుభవజ్ఞులవలన గ్రహిం

తురుగాక! యనివిడచినందుల కీసందర్భమున మన్నింతురుగాక!

అప్పుడు దామోదరవర్మ విస్మయమును విచారమును బొందుచు నంతకంతకు మారవికారములకులోనై తనలోనిట్లని తలపోయదొడంగెను. "ఔరా? చంద్రరేఖ నిన్నటిరేయి నన్నెంతమన్నన జేసినది? నాయెడ నెంతగౌరవముం గనుపరచినది? నాసన్నిధి నెంతభయభక్తులతో సంచరించినది? నాకెంతచనువిచ్చినది? నిక్కముగం జనువిచ్చినట్లు నటించినదే? ఆప్రేమయంతయు నింతలోనేమియైనది? అదినిజముగ వారాంగనయైయుండునా? దానికంఠస్వర మచ్చముగ నారాణి రాజలేఖనుం బోలియున్నది. ఈసంగతి మొన్నను వీణవాయించుచు గానవిద్యం గనుపఱచునపుడే నాలో నేననుకొన్నాను. ఒక్కకంఠస్వరముమాత్రమే కాదు. దానిరూపమును సరిగ నాకులకాంతనె పోలియున్నది. ఈవిషయమునుగూడ నామనమున నించుక యనుమానము నిన్నటిరేయి క్రీడాసమయముననె యంకురించినది. అది నిక్కముగ రాజలేఖయేయగును. ఇందుసందేహములేదు. కానియెడల నది యిప్పుడేల కానరాకయుండును? ఏల వేషవవేళనె యేగవలయును? కాదుకాదు. నాయంగనకు సంగీతమునం బ్రవేశమేలేదు. మరినృత్తగీతాభినయముల నింతప్రవీణతకలుగుట క్షత్రియస్త్రీల కీకాలమున నసంభవము. కాననిది పొసంగదు. ఇకనెవ్వరనుకొందును? వెలవెలందియే యగునేమో? వెలవెలందియేయగునెడలం బగటివేళ మేళముంజేయరాజాలననుటకు మూలమేమి? వ్రతమా? ఆటవెలందులకు వ్రతమేమిటి? తానంతరహాస్యముగ వర్తించుటకుం గతమేమియున్నయది? అదెనిక్కముగ రాజలేఖకాకున్నను నాటబోటిమాత్రముకాదు. ఇందులసందియ మింతయులేదు. ఆజవ్వని యెవ్వరైననేమి? బృందారకవారసుందరీరత్నములం దలదన్ను సౌందర్యముగల యాచంద్రవదనతోడి నిత్యానందము నందంగల్గుటయె ప్రధానము.

ఆచక్కదనముల చుక్క నిక్కముగ నాకుదక్కినదనుకొంటిని॥ ఇంతటి మందభాగ్యున కంతటిమహాభాగ్యమా? అక్కటా! ఎక్కడిమాట! అదికలలోనివాగయే.

ఆహా? త్రిభువనమోహిని యనఁదగిన యీమనోహరాంగి యెవ్వరో? దానిభోగమనుభవించు పుణ్యపురుషుఁడెవ్వరో? అతండెధన్యుండు. అతండెమాన్యుండు. హా! చంద్రరేఖా! ఎంతపనిచేసితివి?" అనుచు నిట్టూర్పుపుచ్చి యంతకంతకు విరహామధికమగుచుండ నేదియో యోజించుచుఁ గొన్ని నిమిషములూరకుండి యంతహృదయము చెదరి నలుకెలంకులుఁ గనుంగొనుచు నెదుర నొకపీఠముపైనున్న శృంగారగ్రంథము నొక్కదానిం గాంచి యది చదువమనసుపుట్టి యాపుస్తకమునుఁ గైకొని విప్పిచదువఁబోవ నందుండి యొకకాగితము క్రిందరాలెను. అది చూచి యేమోమాడిపడెనని దానిఁ జేతఁబట్టి చూడఁగా నందట్టిముత్యములకోవవలె నక్షరములుఁగన్పడ మనమునఁ గుతూహలము నొందుచు నిట్లని చదువ మొదలుపెట్టెను.

క॥ శ్రీమహితరూపసంపదఁ
గామకళావైభవములఁ గ్రాలెడు రసిక
గ్రామణికిని ధీమణికిని
దామోదరవర్మమణికి ధన్యాగ్రణికిన్

తే॥గీ॥ చరణసేవకురా లగుచంద్రరేఖ
యతులభక్తిని శతనమస్కృతులొనర్చి
మేమరం బగువగ మదిఁబాదుకొనఁగ
ననుపుతకుకొత్త వ్రాయువిజ్ఞాపనములు.

తే॥గీ॥ మిత్రరత్నమ? నేఁడు నీమైత్రికతన
లోకమే నాకమయ్యెను నాకునైన
నేఁడుపరియుట నిఁకనిటనిలువరామి
నరుగుదెంచెద నాదుమందిరమునకును.

క॥ వ్రతముకతమ్మున నిజముగ
బలివనఁదగు నిన్ను బలిమిఁబాసెదమరలన్
జతగూడుఁ గాతమనలన్

జతనమ్ముఁ ధాతసరగ సత్కృపచేతన్॥
ఆ॥ వె॥ కాలగతిని నరుగఁ గలిగితినే గాని
పాయఁజాలి కాదు ప్రాణనాథ!
చిత్తమందుఁ గల్గు చింత లెల్లనుఁ దక్కి
దివ్యచిత్తమునను దేవ లయును.

ఇట్లు
విన్నవించు విధేయ సేవకురాలు } చంద్రరేఖ:

ఇట్లుగల యాలేఖనుఁ జదువుకొని యర్థమును గ్రహించి యందలి పదసందర్భమునకును భావగాంభీర్యమునకును వాగ్మాధుర్యమునకును జంద్రరేఖ చర్యలకును నాశ్చర్యమునొందుచు "కాలవశమున మందిరమున కరుగుచుంటిని గాని నీ యందను రాగము లేక కాదు. మరల మనలనిరువుర సరగున విధాత జతఁగూర్చును గాత" యను లేఖలోని మాటలనుఁ బట్టి యా మధురవాణి మరల నెన్నటికైనఁ దనవశము కాఁగలదను నాశహృదయమున నుదయింపరేకెత్తిన తమకంబు నించుకలోలోన నడంచుకొనుచు మరలనది "యందనిమ్రానిపం" డని తలంచి మనంబునఁ బెనంగొను విరహాభరంబున వేగుచు వెచ్చనూర్చుచు మరలమరల నాలేఖనుఁ బఠించుచు నాజవరాలి గుణగణంబులు సారెసారెకు శ్లాఘించి మెచ్చుకొనుచు మోహపరవశుండై యన్నమును నీరునుఁ గొనక ప్రొద్దుగ్రుంకుటయుఁ దెల్లవాఱుటయు నెఱుంగక తెగనితగులంబునందగిలి మిగులవగలం బొగులుచు నున్మత్తునిచందమున నుండెను.

చెలికాండ్రతని ముఖలక్షణంబులును జిత్తవైకల్యంబును జేష్టలును నెఱింగి యట్టియవస్థకుఁ గారణమారసి తెలిసికొని తాపోపశాంతికై యనేక శీతలోపచారములనుఁ జేయుచుండిరి. ఇట్లు రెండుమూడు దినంబులు కడచిన కడపట మదనతాపనివారణము నిమిత్తము శృంగారవనవిహారమున కరుగఁ దలంచి స్నేహితులతోడం గూడ దామోదరవర్మ హయంబులఁ బూన్చిన శకటంబునఁ గూర్చుండి పురవీథులంగల వింతలఁ దిలకించుచు మెలమెల్లనఁ జనుచుండెను.

దూరమగుచున్నప్పటికి నొకసుందరమందిరమునుండి శ్రవణానందముగ గానము వినవచ్చెను. వినవచ్చుటయు నటనుండి శకటంబును మెల్లమెల్లనఁ దోలించుచు నాలకించుటయు నాసంగీతధ్వని యతిమృదుమధురమై స్త్రీకంఠమగుటయెగాక మున్నొకప్పుడు విన్న స్వరమువలెఁ దోచుటయు దామోదరవర్మ యామందిరము ముందర శకటమునునిల్పి మిగుల నాసక్తితో వినుచుండెను.

రాజలేఖయు నాసమాచారమునుఁ దనచెలిమికత్తియలచే నెఱింగి మంచి సమయములభించెనని సంతసించుచుఁ దనవిద్యావైశద్యము ప్రకాశింప వసంత కలకంఠంబులకంఠమునకు వింతరుచులు గల్పించు నవ్యక్తమధురంబగు నిజకంధర స్వరంబున నివ్విధంబునఁ బాడనారంభించెను.

చ॥ సురుచిర రూపసంపదయుఁ జొక్కపుఁబ్రాయము సర్వసద్గుణో
త్కర మనురాగముల్ మదనతంత్రకళారతి గల్గియుఁ మనో
హరతరకాముకేళి కనువైనలకామిను లింటనుండఁగాఁ
బురుషులు వారకామినుల భోగముఁ గోరఁగ హేతువేమొకో?

చ॥ తరుణరసాలపల్లవవితానముఁ గత్తుకబంటిగా మహో
దరమున మెక్కిమించిన ముదంబునఁ గ్రోల్చెడుమత్తకోకిల
స్వరలగు గాణలింటఁ గులభామిను లైచెలువారుచుండఁగా
బురుషులు వారకామినులభోగముఁ గోరఁగ హేతువేమొకో?

చ॥ సరసతఁగల్గి చిత్రపటజాలములన్ లిఖియింపఁజాలి దు
స్తరతరలాస్యముల్ భరతశాస్త్రవిధానములన్ గ్రహించి శ్రీ
కరగుణమాన్యలైనకులకామిను లింటఁజెలంగుచుండఁగాఁ
బురుషులు వారకామినులభోగముఁ గోరఁగ హేతువేమొకో?

ఇవ్విధంబున నవ్వధూమణి పాడినపద్యములు మూఁడును విని దామోదర వర్మ కంఠస్వరమునుఁబట్టియు సంగీతవిద్యాప్రవీణ్యతనుఁబట్టియు గానము సేయునది చంద్రరేఖగా భావించియుఁ దనమందిరమునకు నరుగఁదలంచిన యా

డుటకుఁ గారణమేమనివిచారిం

చి మున్ను తనకు లేఖయందువ్రాసినరీతి నిజపురమునకరిగి మరలఁ దననిమిత్త
ము రానోపుననియు ననుపమాన గానవిద్యాధురీణయగుటచే వచ్చినతరుణమున
నె తనరాణివాసము సభచేయించి సంగీతకలన నామోదము నొందుచుండబో
లుననియు నిశ్చయించి యామోహనాంగి మరలఁ దనకుఁదక్కుటకు మిక్కుట
ముగ సంతోషించుచుండెను. కాని యాపాడినపద్యములయర్థమునుఁ బట్టిచూ
చిన వేశ్యకాంతలెట్టి విపరీతభావముగలపద్యములుఁ బాడుదురా! యనుసంశయ
ముఁజొచ్చి యాశ్చర్యము నొందుచు హేతువు నాలోచించుకొనుచుండెను. పి
మ్మట రాజలేఖ యీతీరునఁబాడఁదొడంగెను.

చ॥ కొత్తఁగఁజల్లవుల్ దనియఁ గొన్ని దినంబులు లేనికూరుముల్
హత్తఁగఁజేసివాతెరఁ బ్రియంబలరన్ జవిచూపి చెక్కులన్
మెత్తనముద్దులిచ్చి కడు మెల్లనలాలనఁజేసి విత్తము
వ్వొత్తుగలాగియోసరిలు వేశ్యలఁగానఁగలేరు పూరుషుల్

చ॥ చిత్తరురూపులన్ పలపుఁబెంచెడుచూపుల జుంటితేనియల్
జొత్తిలుపల్కులన్ మిగుల సొంపులుగుల్కెడు చెక్కుఁదళ్కులన్
జిత్తములన్ గరంచి బలుచిత్రములన్ హావణించి నేర్పునన్
విత్తములన్ హరించు నలవేశ్యలఁగానఁగలేరు పూరుషుల్

ఉ. జిత్తులగుత్తులన్ గపటచేష్టలపొత్తులఁ గల్లమోహపుం
బిత్తులు మేటిసత్తులునుఁ దియ్యనితేనెలు మెత్తినట్టి మేల్
కత్తులు వేరువిత్తులునుఁ గాముకకోటికివిత్తు లల్లరో
తొత్తులు మత్తచిత్తుల నధోగతిచేయు మహావిపత్తులన్

క॥ మనసిచ్చి మాటలాడక
మనసునవలపింతలేక మాయలకూర్మిల్
ధనమునకు నెరపు వేశ్యల
నెనరుమదిని నమ్మువాఁడు నెరజాణౌనే?

ఆ॥వె॥ నీతిజాతిలేక నీచులతోనైన

రేలుఁబవలుఁగాము కేళిఁ దేలి
చూచుపరిజనుమిగులఁ జుల్కనయ్యెదోఁచు
రో వెలందిబ్రతుకు రోఁతకాదె?

ఈరీతి నానాతిపాడుచుండుటయు దామోదరవర్మ మిగులఁదనచిత్తమున నద్భుతమునొందుచు నిట్లనివితర్కింపసాగెను. "ఆహా? ఏమి యీయాశ్చర్యము? అంతకంతకీయుదంతము మిగులవింతగనున్న దే? ఈసంగీతముఁ బాడు శృంగారవతి యెవ్వతెయోగాని గాత్రముఁబోల్చిచూచిన నచ్చముగఁ జంద్రరేఖ కంఠస్వరమువలెనున్న ది. గానవిద్యానిపుణత్వము నెన్నినను నట్లెయున్న యది. కాని యీకనకాంగి యెబ్బఁగినైన వేశ్యాంగనలనే నిందించుచుండుటచే వారకాంత కాదేమోయని సందియముకలుగుచున్న ది. వారకాంతయే కానియెడల దదితరకాంత లింతటివిద్యావతులగుట మిగులదుష్కరమగుటచే నిదియంతయు నాయంతరంగమున కెంతయు వింతగఁదోఁచుచున్న యది. మరియు రతీకాంతుండు రోషితస్వాంతుండై కఱకుటమ్ముల జుఱుపుచుఱుక్కనఁ జిత్తమును గాడనేయుచున్న వాఁడు. ఇఁక నొకనిమిషమైన నాలసించితినేని మారుండు మననీయఁడు. కాన నీయంతఃపురంబున నెవరైన రాజకాంతలుండిన నుండుదురు గాక! మీఁద నేమైన నగుఁగాక! ఇత్తరుణమ్మున నత్తరుణీమణిఁ గన్నులారఁజూచి రాకమానఁజాలను." అనినిశ్చయించి చయ్యన నామందిరంబులోనికిఁజనుదెంచి రాజలేఖ యున్న యెడకరుగుదెంచెను.

అంతనాకాంతామణియుఁ దనమనఃకాంతునిరాక నెఱిఁగి సంతోషాక్రాంతస్వాంతయై సరగునలేచి యెదురుగానేగుదెంచి నమస్కరించి తోడ్కొనివచ్చి లజ్జాభయభక్తి వినయనయంబులు ప్రకాశింప నుచితాసనంబునఁగూర్చుండఁజేసి తానొక్కప్రక్కనొదిగి నిలుచుండి వింజామరమునుఁ గైకొని వీచుచుండెను.

నెచ్చెలులతోడి రాజలేఖతప్ప యచ్చట నితరులెవ్వరునుఁ గానరాక యుండుటఁగాంచి దామోదరవర్మ తనకిదియంతయు నింద్రజాలమువలెఁదోఁచి

చిత్తరువు చెంతమున నిశ్చేష్టుండై కొండొకవడి కూరుచుండియుండి యద్భుతానందంబులుల్లంబున మల్లడిగొనంగలకాంతనుం గనుంగొని మెల్ల మెల్లన నిట్లనియెను

"మనోహరీ! ఈ విచిత్రమేమి? గానవిద్యాధురీణులిందేరును గానరారు. ఇంతదనుక నిట సంగీతముం బాడినవారెవరు? దాచక చెప్పవలయును." అనియడిగిన నామగువ చిరునగవున "నాథా! ఇప్పుడిందు గానము నెరపిన యది దేవరవారి చరణసేవకురాలగు రాజశేఖరియే. ఆపాట యవచాటముగ వీనులసోకుటచే గానవిద్యను జ్ఞానతనంబు చాలనిదగుట రసికశేఖరులగు తమ చిత్తమున కెంతే కాకుకలిగించియున్న దోగదా యని సిగ్గువడుచున్నది." అనుటయు నతండు నివ్వెరపడి యబ్బురమునం "గలికీ! ఏమీ? నీవింతటి గాంధర్వవిద్యావిశారదవా? నిక్కమేనా? ఇలుజందిరేఖ లేనే లేదా? చిత్రము? గాంధర్వమునందింతటి పాండిత్యమెప్పుడెందు నేర్చితివి?" అనుటయు నాచంద్రవదన సాంద్రానందహృదయురాలై "హృదయవల్లభా! సేవకురాలాగ్రహపాత్రురాలైనను ననుగ్రహించి నేరములు సైరించి మన్నించెదరను విశ్వాసముతో విన్నవించెద నవధరింపుడు. ఏలినవారియుల్లంబును రంజిల్లంజేయ విజయనగరమునుండి మంజువాణియను నొక వేశ్యామణిం బిలిపించి యామెయొద్దం దౌర్యత్రికము నభ్యసించితిని: నా నేర్చిన విద్య మనోనాథులరగు దేవరవారిసన్నిధిం బ్రదర్శించి సాఫల్యము జేయదలంచి నాడు సభాసదనంబున జందిరేఖనై ప్రవర్తించితిని. మీదటివృత్తాంతము హృదయేశ్వరులకు విశదమె. తమయనుగ్రహమును సంపాదించుకొనుటకై నెరపిన యీ కృత్రిమకృత్యంబునకు నాపైనలుగక కరుణించి చేపట్టి రక్షింప బ్రార్థించుచున్నదానను."

అని వేడుకొనుటయు దామోదరుండామోదరసనిమగ్నుండగుచు నాతలోదరినిం గౌగిలించుకొని చుబుకంబుం బుణుకుచుం జెక్కుటద్దంబులు ముద్దుగొనుచు "ముద్దులగుమ్మా! చిన్ననాడె యగ్నిసాక్షిగం బెండ్లియాడిన నాపాలిభాగ్యదేవతవగు నీ సుగుణంబులును సుశీలమును నైపుణ్యమును సకలసుకలాభిజ్ఞతయును బేలనై కనుంగొనజాలక గణికాంగనలం గూడి యున్మత్తుండనై ప్రవరించి

నిన్ను శోకముపాలుచేసి పైకముం బాడుచేసి రాజలోకములో నపకీర్తిపాలైతిని నేఁడు నీవు వీణియమీటుచుఁ జేసిన యుపదేశముచే ప్రభాకరోదయముచేపరి యు గాఢాంధకారముచందమున నాడెందమున గ్రమ్ముకొనియున్న యజ్ఞానము చెల్లాచెదరై నశించి సుజ్ఞానోదయమై మదీయహృదయమునుఁ బ్రకాశింపఁజేయుచున్న యది. సాధ్వీరత్నమా! నీప్రభావ మెఱుంగ నేరక యింతదనుక నీ సాంగత్యము రోసిన వెంగలినగు నాపై నీకరుణాపాంగమునుఁ బ్రసరించి నన్ను మన్నించుము. భగవద్విలాసమున "నరచేత నవనీతమునిడుకొని ఘృతమునకైయూరివారి దేవురించినగతి" నిదివరలో సంచరించితిని. గతజలసేతుబంధనము దానిఁద[illegible] లంచి చింతించిన బ్రయోజనమించుకయు లేదు. కావున నిపుడు త్రికరణశుద్ధిగ నిద్దే బాస చేయుచున్నవాఁడను." అని చేయిబట్టుకొని 'ప్రాణేశ్వరి! యీక్షణంబు మొదలు ప్రాణమున్నంతవరకు నిన్నెడంబాసి వారకాంతలను గాని [illegible]కాంతలను గాని కలనైనఁ గన్నెత్తి చూడనైనఁ జూడ. తలఁపనైనఁ దలఁ[illegible]. ఇది ముమ్మాటికి నిక్కము. నీహృదయమున సంతాపమునుం దక్కి యుండఁ [illegible] టయు నారాజశేఖరు 'మహాప్రసాదము' ని మోదమునం జిరకాలమునకు సఫ నోరథఁగా దన్నొనర్చిన సర్వేశ్వరుని చరణస్మరణమునుం జేయుచు నచ్చటనే మిత్రబృందముతోడం గూడ మనోహరునకు విందులొనర్చి వీణాగానాదివినోదమున నాథుని సంతృప్తునిం జేసి మనోహరుని మనోవృత్తినిం బట్టి నేర్పునఁ వర్తించుచు నతనిమనోరథంబులెల్లం దీర్చుచు నఖిలభోగములనుభవించుచు, నఖిలవిధముల రాజ్యతంత్రముల నాథునికిం దోడ్పడుచు, సకలసంపదలు సమృద్ధిగఁ గలిగి మందిరమును భూలోకనాకమట్లు గావించుకొని సకలసౌఖ్యములననుభవించుచు స్త్రీలోకమునకెల్ల సన్మార్గసందర్శకురాలయి సత్కీర్తి నవహించి మించెను.